# మైనంపల్లి కన్నుపడితే.. ఖాళీ స్థలాలు కబ్జా

- ఎమ్మెల్సీ పదవి కోసం.. కేటీఆర్ కాళ్లు మొక్కిన మైనంపల్లి
- ప్రపంచస్థాయి నాయకుడు కేటీఆర్‌ను విమర్శించే స్థాయి నీకులేదు
- నీ నైజం, నిజ స్వరూపం ప్రజలకు తెలుసు
- త్వరలోనే నీ క్యారెక్టర్ చూసి.. కాంగ్రెస్ పార్టే నిన్ను వెల్లగొడుతది
- నీకు మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు ఓట్లతోనే బుద్ధి చెబుతారు
- అభివృద్ధిపై మాట్లాడకుండా వ్యక్తిగత దూషణలు సరికాదు
- మైనంపల్లిపై మండిపడిన బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



ఎమ్మెల్సీ పదవి కోసం గతంలో మంత్రి కేటీఆర్ కాళ్లు మొక్కుతున్న మైనంపల్లి హన్మంతరావు ఫొటోను చూపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

నేరేడ్‌మెట్, నవంబర్ 25 : బెదిరింపులు.. గూండాగిరిని ప్రదర్శించే మైనంపల్లి హన్మంతరావుకు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన నేత మంత్రి కేటీఆర్‌ను విమర్శించే స్థాయి లేదని మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నేరేడ్‌మెట్ డివిజన్ జీకే కాలనీలోని ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడారు. మంత్రి కేటీఆర్‌పై మైనంపల్లి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. రాజకీయ పదవుల కోసం మైనంపల్లి ఎంతకైనా దిగజారుతారని, ఇందుకు ఎమ్మెల్సీ పదవి కోసం కేటీఆర్ కాళ్లు మొక్కిన విషయాన్ని రాజశేఖర్ రెడ్డి గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఎన్నో పదవులను అనుభవించిన మైనంపల్లి ఆయన కొడుకుకు టికెట్ ఇవ్వనందుకు.. బీఆర్ఎస్, కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. మైక్రోసాఫ్ట్ తదితర దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతూ తెలంగాణలో సాఫ్ట్‌వేర్ రంగాన్ని, ఐటీ ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తున్న కేటీఆర్‌ను విమర్శించే స్థాయి మైనంపల్లికి లేదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కేటీఆర్‌ను విమర్శిస్తున్న మైనంపల్లికి మల్కాజిగిరిలో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. మైనంపల్లిది నీచమైన వ్యక్తిత్వం.. బెదిరింపులకు పాల్పడే తత్వం.. కబ్జాలను ప్రోత్సహించే నైజం.. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి అర్థమవుతుందని, అది చూసి ఎందుకు మైనంపల్లికి టికెట్ ఇచ్చామని ఆ పార్టీ నేతలు బాధపడుతారని, ఆ పార్టే మైనంపల్లిని కాన్‌బైరి కొడుతుందని ఎద్దేవా చేశారు. స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనంపల్లి, ఆయన కొడుకు ఎమ్మెల్యే టికెట్ల కోసం సూట్ కేసులను అందచేశారని విమర్శించారు. మైనంపల్లి కన్నుపడితే ఖాళీ స్థలాలు కబ్జాకు గురవుతాయనే భయంతో వాటికి స్థానికులు బ్లూషెడ్ వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాలపై పాలసీపరమైన విమర్శలు చేయకుండా వ్యక్తిగతంగా విమర్శలు చేయడాన్ని రాజశేఖరరెడ్డి తప్పుబట్టారు. మల్కాజిగిరి ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, చిల్లరమల్లర విమర్శలు చేస్తున్న మైనంపల్లికి ఓటమి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు మీనా ఉపేందర్‌రెడ్డి, మేకల సునీతా రాముయాదవ్, సబిత, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, వెంకన్న, కరంచంద్, జీవగన్, జీకే హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, దార శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆరెకటిక సంఘం ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపీనాథ్

## మాగంటి గోపీనాథ్‌కు.. ఆరెకటిక సంఘం మద్దతు

ఎర్రగడ్డ, నవంబర్ 25 : మాగంటి గోపీనాథ్ విజయానికి సంపూర్ణ సహకారం అందజేస్తామని ఎర్రగడ్డ ఆరెకటిక సంఘం నేతలు స్పష్టం చేశారు. శనివారం సంఘం నేతలతో నిర్వహించిన సమావేశానికి మాగంటి గోపీనాథ్ హాజరై ప్రసంగించారు. కుల వృత్తులపై ఆధారపడిన లక్షలాది కుటుంబాలకు బీఆర్ఎస్ బాసటగా ఉంటుందని అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని కులాలకు సమాన గౌరవమిస్తూ వారి అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని చెప్పారు. మాయ మాటలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు సరైన విధంగా బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంజకీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్‌ఖురేషీ, గంట మల్లేశ్, మహ్మద్‌సర్దార్, మహ్మద్‌అహ్మద్, ఆరెకటిక సంఘం అధ్యక్షుడు గోగికర్ బాల్‌రాజ్, కార్యదర్శి జి.మహేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శివుడు, ఎం.మహేందర్, ధన్‌వీర్, రాజేశ్, సాయిచరణ్, మురళి, పండరినాథ్, రాకేశ్, రాహుల్, విక్కీ, చింటూ, నరేశ్, లక్ష్మణ్, సన్నీ, నికేశ్ తదితరులు పాల్గొన్నారు.




కుషాయిగూడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, తదితరులు

## ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- బండారి లక్ష్మారెడ్డికే కుషాయిగూడ సంక్షేమ సంఘం మద్దతు

చర్లపల్లి, నవంబర్ 25 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని నియోజకవర్గం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్, కుషాయిగూడలో కుషాయిగూడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుషాయిగూడ సంక్షేమ సంఘం ప్రతినిధులు లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని అన్నారు. వేలాది నిధులు కేటాయించి ఉప్పల్‌ను అభివృద్ధి చేశారని, మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో కాలనీ సంక్షేమ సంఘాలు, కమ్యూనిటీ భవన్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలో వంద పడకల వైద్యశాల, డిగ్రీ, జూనియర్ కాలేజీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఒక్క చాన్స్ ఇస్తే.. ఉప్పల్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పాండాల శివకుమార్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, కుషాయిగూడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణిగౌడ్, చిత్తుల కిశోర్‌గౌడ్, వాసుదేవ ముదిరాజ్, పంజాల బాబుగౌడ్, చల్లా వెంకటేశ్, బాల్‌నర్సింహ, కూరెళ్లి రఘు, వరప్రసాద్, అనిల్‌గుప్తా, కృష్ణకుమార్, నర్సింగ్‌రావు, చల్లా వీరేశం, బ్యాటరీ గోపాల్, దినేశ్, కార్తీక్, బడంపల్లి వెంకటేశ్, సారా అనిల్ తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్‌లో మైనార్టీ నేతల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు

## విద్వేషాలు నింపే పార్టీలను దూరం పెట్టాలి

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓటును వృథా చేసుకోవద్దు
- కూకట్‌పల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 25 : హైదరాబాద్ నగరంలో ప్రజలంతా కలిసిమెలిసి జీవిస్తున్నారని, రాజకీయ లబ్ధి కోసం ప్రజలమధ్య విద్వేషాలు నింపే పార్టీలను, నేతలను దూరం పెట్టాలని కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాపూర్‌లో ముస్లిం మైనార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని మతాలు, వర్గాలు, ప్రాంతాలకు సమప్రాధాన్యత లభిస్తున్నదని.. ఆయా మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ కానుకలను అందజేస్తున్నారన్నారు. ప్రశాంతమైన వాతావరణంతోనే రాష్ట్రంలో పెట్టుబడులు విరివిగా వస్తున్నాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓటును వృథా చేసుకోవద్దని, ఇదే రకమైన అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. అనంతరం మైనార్టీ నేతలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, పార్టీ నేతలున్నారు.



మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందితకు పూర్తి మద్దతు ప్రకటించిన దళిత సంఘాల జేఏసీ ప్రతినిధులు

## కాంగ్రెస్, బీజేపీల కాలం చెల్లింది

- బీఆర్ఎస్‌తోనే కంటోన్మెంట్ అభివృద్ధి
- లాస్యనందిత భారీ మెజార్టీతో గెలవడం ఖాయం
- ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

కంటోన్మెంట్, నవంబర్ 25 : గులాబీ పార్టీతోనే కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. లాస్యనందితకు భారీ మెజార్టీ వస్తుందని, అయినా గులాబీశ్రేణులు అలసత్వం లేకుండా మరింత కృషి చేయాలని కోరారు. విపక్షాల మాయమాటలను ప్రజలెవ్వరూ నమ్మడం లేదన్నారు. ప్రజలందరి దీవెనలతో గెలిచేది తామేనని.. పనులు చేసేది కూడా తామేనని వెల్లడించారు. శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గం ఎన్నికలపై బోయిన్‌పల్లిలోని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ముఖ్య నాయకులకు మంత్రి తలసాని కీలక సూచనలు చేశారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చొరవతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సాయన్న కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లాస్యనందితను సొంతబిడ్డగా భావించి, మద్దతు పలకాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్‌ల కాలం చెల్లిందని, ఎన్నికల్లో విజయఢంకా మోగించేది బీఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. ఈ సందర్భంగా టీఎమ్మార్పీఎస్‌తో పాటు మాల సంఘాల జేఏసీ నేతలు తలసానిని కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జిలు ఎంఎన్ శ్రీనివాస్, బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, కట్టెల శ్రీనివాస్ యాదవ్, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూపహరి, సీనియర్ నాయకులు నివేదిత, ఆకుల హరి, టీఎన్ శ్రీనివాస్, నర్సింహ్మా ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు



ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేత రామస్వామి

- బీఆర్ఎస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి ముఠా గోపాల్
- కారెక్కిన కమలం, ఇతర పార్టీల నేతలు

ముషీరాబాద్, నవంబర్ 25 : మోసపూరిత కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దని బీఆర్ఎస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. గత పదేండ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బస్తీల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, నగరంలో జరిగిన అభివృద్ధి గమనించి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆజామాబాద్ హట్స్, ముషీరాబాద్ హజార్‌గల్లీ, రాంనగర్ డివిజన్ హరినగర్‌లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలలో పలువురు బీజేపీ, ప్రజా, బస్తీ సంఘాల నాయకులు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వారందరికీ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ నేత రామస్వామి, ముషీరాబాద్ డివిజన్ హజార్ గల్లీ వాసులు, రాంనగర్ డివిజన్ హరినగర్‌కు చెందిన వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు జయసింహ, మోజస్, శ్రీనివాస్‌రెడ్డి, సోమసుందర్, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, మాధవ్, సయ్యద్ అస్లాం, శ్యామ్‌సుందర్, మహ్మద్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.